# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 269 (కాంప్లిమెంటరీ కాపీ) 16-6 - 2024 పేజీలు : 14

Digital Edition





## వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోండి

**-కంట్రోల్ సెంటర్ సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ బ్యూరో:

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వర్షాకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. శనివారంనాడాయన మంత్రులు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తతోకలిసి కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించారు. వివరాలు 2లో



## మీ కమిషనే తప్పు విచారణ నుంచి తప్పుకోండి

**- జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్‌కు మాజీ సీఎం కేసీఆర్ లేఖ**

**- యాదాద్రి, భద్రాద్రి థర్మల్ స్టేషన్ల నిర్మాణంపై వివరణ**

**- ఛత్తీస్‌గఢ్‌పై కూడాౘా**

**- మీకేం చెప్పినా ప్రయోజనం ఉండదని వ్యాఖ్య**

**- విచారణ పూర్తికాకముందే, తీర్పు ఎలా చెప్తారని ప్రశ్న**

**-కచ్చితంగా ఇది రాజకీయ కక్షసాధింపేౘా**

హైదరాబాద్‌బ్యూరో:

ఛత్తీస్‌గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణం అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్ పూర్తిగా చట్ట వ్యతిరేకమనీ, ఆయన స్వచ్ఛందంగా ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు రాతపూర్వకంగా కమిషన్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. శనివారంనాడాయన కమిషన్‌కు 12 పేజీల లేఖను రాసారు. అంతకుముందు జులై 30 వరకు తనకు వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని కేసీఆర్ కోరగా, జూన్ 15లోపు సమాధానం ఇవ్వాలని జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. వివరాలు 2లో



## కుల గణన చేయాలి

**- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య,**

**- బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

**- ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా**

ముషీరాబాద్:

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వివరాలు 2లో



## ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య

**- విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

-శాలిగౌరారం:

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యనందించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వివరాలు 2లో




## విదేశాంగ విధానంపై ప్రభావం

**- సంకీర్ణ ప్రభుత్వంలో మోడీ సర్కారుకు సవాలు**

**- టీడీపీ, జేడీ(యూ) వంటి ప్రాంతీయ పార్టీలది కీలక పాత్ర**

**-నిపుణులు, విశ్లేషకుల అంచనా**

న్యూఢిల్లీ : కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత రెండు దఫాలు కూడా ఎన్డీఏ కూటమే అధికారంలో ఉన్నప్పటికీ.. బీజేపీకి విస్పష్టమైన మెజారిటీ ఉండేది. అయితే, ఈ సారి మాత్రం బీజేపీకి అధికారానికి కావాల్సిన సంఖ్యలో సీట్లు రాలేదు. దీంతో కూటమిలోని టీడీపీ, జేడీ(యూ) వంటి కీలక మిత్రపక్షాల సాయంతో మోడీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, సంకీర్ణ ప్రభుత్వంలో భారత విదేశాంగ విధానం ఎలా ఉండబోతుందన్న ప్రశ్నలు నిపుణుల నుంచి ఎదురవుతున్నాయి. వివరాలు 2లో

## వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోండి

–కంట్రోల్ సెంటర్ సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ బ్యూరో:

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వర్షాకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. శనివారంనాడాయన మంత్రులు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తతోకలిసి కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఔటర్ రింగ్‌రోడ్‌ను యూనిట్‌గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఇంటిగ్రేట్ చేయాలని చెప్పారు. ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరద తీవ్రత ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నీరు నిల్వకుండా తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలనీ, ఎఫ్‌ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హౌమ్ గార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని ఆదేశించారు.

## మీ కమిషనే తప్పు-విచారణ నుంచి తప్పుకోండి

- జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్‌కు మాజీ సీఎం కేసీఆర్ లేఖ
- యాదాద్రి, భద్రాద్రి థర్మల్ స్టేషన్ల నిర్మాణంపై వివరణ
- ఛత్తీస్‌గఢ్‌పై కూడా%
- మీకేం చెప్పినా ప్రయోజనం ఉండదని వ్యాఖ్య
- విచారణ పూర్తికాకముందే, తీర్పు ఎలా చెప్తారని ప్రశ్న

–కచ్చితంగా ఇది రాజకీయ కక్షసాధింపే%

హైదరాబాద్‌బ్యూరో:

ఛత్తీస్‌గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణం అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్ పూర్తిగా చట్ట వ్యతిరేకమనీ, ఆయన స్వచ్ఛందంగా ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు రాతపూర్వకంగా కమిషన్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. శనివారంనాడాయన కమిషన్‌కు 12 పేజీల లేఖను రాసారు. అంతకుముందు జులై 30 వరకు తనకు వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని కేసీఆర్ కోరగా, జూన్ 15లోపు సమాధానం ఇవ్వాలని జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కమిషన్‌పై తీవ్ర ఆక్షేపణలు చేశారు. ఏం నివేదిక ఇవ్వాలో ముందే నిర్ణయించుకొని, నామ్‌కే వాస్తేగా వివరణలు కోరుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ రాసిన లేఖలోని ప్రధానాంశాల్లో%."రాజకీయ కక్షతో నన్ను, అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. కరెంటు కోసం అంగలార్చిన తెలంగాణలో అప్పటి మా ప్రభుత్వం గణనీయమార్పు చూపించి, అన్ని రంగాలకూ 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలుసు. దీన్ని తక్కువచేసి చూపించడానికి ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నించడమే అత్యంత దురదష్టకరం అనుకుంటే, కమిషన్ చైర్మెన్‌గా నియమితులైన మీరు పత్రికా విలేకరుల సమావేశంలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం నాకెంతో బాధ కలిగించింది. నిజానికి మీ పిలుపు మేరకు, లోక్‌సభ ఎన్నికల తర్వాత, 2024 జూన్ 15లోగా నా అభిప్రాయాలను మీకు సమర్పించాలని అనుకున్నాను. కానీ ఒక ఎంక్వయిరీ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా, విచారణ పూర్తికాక ముందే మీరు విలేకరుల సమావేశం నిర్వహించడం, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి, పదేండ్లు పరిపాలించిన నా పేరును ప్రస్తావించడం, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నేను వ్యవధి అడిగితే దాన్ని కూడా ఏదో దయతలిచి ఇచ్చినట్టు మాట్లాడడం నాకెంతో బాధ కలిగించింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరు పక్షాల మధ్య ఒక వివాదం తలెత్తినప్పుడు, మధ్యవర్తిగా నిలిచి, అసలు నిజాన్ని నిగ్గుతేల్చాల్సిన విధి. అన్ని విషయాలను, అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి, పూర్తి నిర్ధారణకు వచ్చిన తర్వాత, డాక్యుమెంటరీ ఎవిడెన్సులతో బాధ్యులకు మాత్రమే నివేదిక ఇవ్వాల్సిన గురుతరమైన పని. కానీ మీ వ్యవహారశైలి అలా లేదని చెప్పడానికి చింతిస్తున్నాను. ఎంక్వయిరీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీరు చేసిన ఏ వ్యాఖ్యను గమనించినా, మీరు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మాట్లాడుతున్నట్టు స్పష్టమవుతున్నది. ఇప్పటికే తప్పు జరిగిపోయినట్టు, ఇక ఆ తప్పు వల్ల జరిగిన ఆర్థిక నష్టాన్ని లెక్కించడం మాత్రమే మిగిలి ఉందన్నట్టు మీ మాటలు స్పష్టంచేస్తున్నాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి రిటైరైనప్పటికీ మీ తీరు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంది. విచారణ పూర్తి కాక ముందే తీర్పు ప్రకటించినట్టుగా మీ మాటలున్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించడం లేదు. అందువల్ల ఇప్పుడు నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టమవుతున్నది.

పైన పేర్కొన్న అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని మీరు ఈ ఎంక్వయిరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాల్సిందిగా నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను". అని పేర్కొన్నారు. మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని కూడా తేల్చిచెప్తూనే రాష్ట్ర ఆవిర్భావం, కరెంటు కష్టాలు, అప్పటి సర్కారు నిర్ణయాలను ప్రస్తావించారు. అన్ని రకాల చట్టాలు, నిబంధనలను పాటిస్తూనే, కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామన్నారు. విద్యుత్ నియంత్రణా మండళ్లు (ఈఆర్సీ) వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదనీ, ఈ విషయం కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు. "విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంట్ ఏ మాత్రం సరిపోదు. విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు. విలేకరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడిందనీ, గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్టు ఉందే తప్ప, విచారణలో ఎలాంటి నిష్పాక్షికత కనిపించట్లేదన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు విద్యుత్ వాటా 53.89 శాతం ఉన్నా 2,700 మెగావాట్ల కొరత ఉండేది. విభజన చట్టాన్ని ఏపీ ఉల్లంఘించడం వల్ల 1,500 మెగావాట్ల లోటు ఏర్పడింది.

గ్యాస్ ఆధారిత విద్యుత్ ఇవ్వకపోవడం వల్ల 900 మెగావాట్ల లోటు%మొత్తంగా 5 వేల మెగావాట్ల విద్యుత్ లోటుతో తెలంగాణ ఉన్నదని వివరణ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ ఒప్పందం పూర్తి పారదర్శకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిందనీ, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ సంస్థ బీహెచ్‌ఈఎల్‌తో ఒప్పందం ప్రకారం జరిగిందని వివరించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగలేదనీ, లేనిదాన్ని ఉన్నట్టు చూపించే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. 2014లో విద్యుత్ వ్యవస్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా పదేండ్లలో ఆ సామర్థ్యాన్ని 20 వేల మెగావాట్లకు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ విజయాలు ఆషామాషీగా రాలేదనీ, చట్టపరంగా, నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ కొనుగోళ్లు జరిగాయని చెప్పారు. దురుద్దేశాలను ఆపాదిస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేసిందని ఆరోపించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య

– విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు :
మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

–శాలిగౌరారం:

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యనందిం చాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి నిధులు కేటాయించిందని చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6 వేల పాఠశాలలు మూసేశారని తెలిపారు. దశల వారీగా రూ.600 కోట్లతో అన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతా మన్నారు. అభయ హస్తంలో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికీ అందిస్తామని, ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యనందించి పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గాల వారీగా నిర్మించి ఇస్తామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందజేశారు. ఎన్‌సీసీ స్పోర్ట్స్ గాను రూ.50వేలు అందజేశారు. వంట పరికరాల కొనుగోలుకు రూ.2 లక్షలా 50 వేలు అందజేశారు. ఆసిఫ్‌నగర్ కాలువను త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర రణిలా, వల్లాల ఎంపీటీసీ మాధగోని కవిత రామలింగయ్య, వల్లల మాజీ సర్పంచ్ ఇంతియాజ్, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీవో రేకల లక్ష్మయ్య, మండల విద్యాధికారి ఎం.నాగయ్య, వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాగిణి, ఏపిఎం జానకి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేయాలి

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య,

- బీఆర్‌ఎస్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా

ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ అధ్యక్షతన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై అనుమానం ఉంద న్నారు. పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కుట్ర జరుగుతోందని తెలిపారు. ఓటర్ల ప్రకారం కాకుండా జనాభా ప్రతిపాదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని బీసీలు నమ్మితే.. బిచ్చగాళ్లను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లోనూ తమను అణగదొక్కుతూ బీసీ వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, లేని పక్షంలో తీవ్రస్థాయిలో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. బీసీల హక్కుల కోసం రాష్ట్రంలో అన్ని పార్టీలు కలిసి రావాలని కోరారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో బీసీల పరిస్థితి ఇంత దారుణంగా ఉండటానికి కారణం కాంగ్రెస్ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు బీసీ జనాభా గణన చేయాలనే ఆలోచన లేదని, ప్రశ్నలు అడిగిన ప్రతి ఒక్కరినీ సీఎం రేవంత్‌రెడ్డి అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. సమాజంలో 99 శాతంగా ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీలు ప్రతిరోజూ ధర్నాలు చేస్తూ బతకాల్సింది వస్తోందన్నారు. జైల్లో ఉండేది కూడా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలేనన్నారు. సుప్రీంకోర్టులోనూ 79 శాతం అగ్ర వర్ణాల వారే జడ్జీలుగా ఉన్నారని తెలిపారు. అలాంటప్పుడు బీసీలకు అనుకూలంగా ఎలా తీర్పు వస్తుందని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల గారడీ లాగానే కామారెడ్డి డిక్లరేషన్ కూడా ఉంటుందని, కావునా బీసీల రిజర్వేషన్లకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నాలో జూలూరి గౌరీశంకర్, మాజీ ఎంపీ ఆనంద్ భాస్కర్, ఎంబీసీ వ్యవస్థాపకుడు, బీసీ టైమ్స్ సంపాదకులు సంగెం సూర్యారావు, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మెన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణకుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మెన్ సంజీవ్ నాయక్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఇది పునరుజ్జీవనమేనా?



### హస్తం పార్టీ మరింత పుంజుకోవాలి
### రాజకీయ విశ్లేషకులు, నిపుణుల సూచన

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గతంలో లోక్‌సభలో అత్యధికంగా 414 సీట్లు.. అత్యల్పంగా 47 స్థానాలు రెండింటినీ ఈ పార్టీ చూసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ మెజారిటీని తగ్గించటంలో విజయం సాధించి, తన సీట్లను పెంచుకోవటంలో సక్సెస్ పొందిన హస్తం పార్టీకి ఈ ఫలితాలు కొంత వరకు ఊపును తీసుకొచ్చాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ 99 స్థానాలను గెలుచుకున్నది. 2019లో గెలుచుకున్న స్థానాల సంఖ్య 52 కంటే ఇది దాదాపు రెట్టింపు. ముఖ్యంగా, బలమైన ప్రాంతీయ పార్టీలతో పొత్తుతో ఎన్నికలలో పోటీ చేసిన రాష్ట్రాల నుంచి హస్తం పార్టీకి డజన్ల కొద్దీ సీట్లు వచ్చాయి. "బీజేపీ కాంగ్రెస్–ముక్త్ భారత్ గురించి మాట్లాడింది. పార్టీ ఐసీయూలో ఉన్నదని చెప్పింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీ సజీవంగా ఉన్నట్టు చూపిస్తున్నాయి" అని రచయిత, రాజకీయ విశ్లేషకులు రషీద్ కిద్వారు అన్నారు.

కాంగ్రెస్ బలహీనమైన స్థితి నుంచి పోరాడుతున్నందున పార్టీలో ఈ ఉత్సాహం నెలకొన్నదని విశ్లేషకులు చెప్తున్నారు. కాంగ్రెస్ తన చరిత్రలో తొలిసారిగా సాధారణ ఎన్నికల్లో 330 కంటే తక్కువ మంది అభ్యర్థులను నిలబెట్టిందంటున్నారు. " లోక్‌సభ ఫలితాల గణాంకాలు కాంగ్రెస్ పునరుద్ధరణను చూపుతున్నాయి. కానీ పునరుజ్జీవనం అనేది నిరంతర ప్రక్రియ. సమాధానం మధ్యలో ఎక్కడో ఉంటుంది" అని రాజకీయ విశ్లేషకుడు అమితాబ్ తివారీ అన్నారు.

సార్వత్రిక ఎన్నికల తర్వాత తన మొదటి ఇంటర్వ్యూలో ఇండియా టుడే టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఇది పునరుజ్జీవన క్షణమని ప్రజలు అనుకుంటున్నారు. కానీ అది నిజం కాదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లను ప్రశాంత్ కిషోర్ ఉదాహరించారు. "కర్నాటకలో, కాంగ్రెస్ ఒక విధంగా ఓడిపోయింది. కొన్ని నెలల క్రితం వారు తెలంగాణను కైవసం చేసుకున్నారు. కానీ అక్కడ సాధారణ ఎన్నికల్లో కేవలం 50 శాతం సీట్లు సాధించారు. హిమాచల్ ప్రదేశ్‌లో అన్ని స్థానాల్లో ఓడిపోయింది." అని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. రాజస్థాన్, మహారాష్ట్రలలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల ప్రదర్శన చక్కగా ఉన్నదని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాజస్థాన్‌లో గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ క్లీన్‌స్వీప్ నమోదు చేయగా.. కాషాయ పార్టీ నుంచి కాంగ్రెస్ ఎనిమిది స్థానాలను కైవసం చేసుకున్నది. హర్యానాలో కూడా కాంగ్రెస్ ఐదు సీట్లు గెలుచుకున్నది. హర్యానా, రాజస్థాన్ ఫలితాలను బట్టి ఓబీసీలు, ముస్లింలు, దళితులు మళ్లీ పార్టీకి ఓటు వేయటం ప్రారంభించారని రషీద్ కిద్వారు చెప్పారు. కాంగ్రెస్ పునరాగమనానికి మహారాష్ట్ర మంచి ఉదాహరణని ఆయన అన్నారు. అయితే, ఈ చెదురుమదురు ప్రదర్శనలు పాన్–ఇండియా పునరుజ్జీవనాన్ని చూపించవని ప్రశాంత్ కిషోర్ వాదించారు. "ఇది కాంగ్రెస్ పాన్–ఇండియా పునరుజ్జీవనం అయి ఉంటే, పార్టీ తన బలమైన స్థానాల్లో మెరుగ్గా పని చేసి ఉండేది" అని ఆయన వాదించారు.

కాంగ్రెస్–బీజేపీ

ప్రత్యక్ష ఎన్నికల పోరాటాలు ఏమి సూచిస్తాయి?

రాజకీయ విశ్లేషకుడు అమితాబ్ తివారీ మాట్లాడుతూ.. ఇతర విషయాలతోపాటు, కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవన అంశం బీజేపీతో ప్రత్యక్ష పోరాటంలో తెలుస్తుందని అన్నారు. "2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు 190 స్థానాల్లో ప్రత్యక్ష పోరు సాగించగా.. బీజేపీ 175 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ కేవలం 15 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇది బీజేపీకి 92 శాతం స్ట్రైక్ రేట్. కాంగ్రెస్‌కు 8 శాతమే. 2024 లోక్‌సభ ఎన్నికలలో, 215 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రత్యక్ష పోటీ కనిపించింది. బీజేపీ 153 స్థానాలను గెలుచుకున్నది. కాంగ్రెస్ 62 స్థానాలకు పెరిగింది" అని తివారీ చెప్పారు.

2024లో 'ప్రత్యక్ష పోరాటాలలో' బీజేపీ స్ట్రైక్ రేట్ 70 శాతం కాగా, కాంగ్రెస్ స్ట్రైక్ రేట్ 8 శాతం నుంచి 30 శాతానికి భారీగా పెరిగింది. "కాంగ్రెస్ నికర సీట్ల లాభాలు బీజేపీతో ప్రత్యక్ష పోరాటాల నుంచి వచ్చాయి. ఇది కాంగ్రెస్‌కు పెద్ద నైతిక బలం" అని తివారీ చెప్పారు. నాలుగు రాష్ట్రాలు మహారాష్ట్ర, యూపీ, బీహార్, తమిళనాడులలో కాంగ్రెస్ దాని ఇండియా మిత్రపక్షాల మద్దతుతో పోరాడింది. 2024 లోక్‌సభ ఎన్నికలలో గెలిచిన 99 సీట్లలో 31 స్థానాల్లో మిత్రపక్షాలు దోహదం చేశాయి.

# విదేశాంగ విధానంపై ప్రభావం




సంకీర్ణ ప్రభుత్వంలో మోడీ సర్కారుకు సవాలు

– టీడీపీ, జేడీ(యూ) వంటి ప్రాంతీయ పార్టీలది కీలక పాత్ర

–నిపుణులు, విశ్లేషకుల అంచనా

న్యూఢిల్లీ : కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత రెండు దఫాలు కూడా ఎన్డీఏ కూటమే అధికారంలో ఉన్నప్పటికీ.. బీజేపీకి విస్పష్టమైన మెజారిటీ ఉండేది. అయితే, ఈ సారి మాత్రం బీజేపీకి అధికారానికి కావాల్సిన సంఖ్యలో సీట్లు రాలేదు. దీంతో కూటమిలోని టీడీపీ, జేడీ(యూ) వంటి కీలక మిత్రపక్షాల సాయంతో మోడీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, సంకీర్ణ ప్రభుత్వంలో భారత విదేశాంగ విధానం ఎలా ఉండబోతుందన్న ప్రశ్నలు నిపుణుల నుంచి ఎదురవుతున్నాయి.

ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నాలుగు రోజులకే ఇటలీలోని పుగ్లియాలో జరుగుతున్న జీ7 సదస్సుకు ప్రధాని మోడీ వెళ్లారు. కొత్త సంకీర్ణ ఆధారిత ప్రభుత్వంలో టీడీపీ, జేడీ(యూ)లు కీలక పాత్రను వహించనున్నాయి. ఎన్డీఏ విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో ఈ పార్టీలు కూడా ముఖ్య భూమికను పోషిస్తాయని నిపుణులు చెప్తున్నారు. టీడీపీ ఏపీపై దృష్టి సారించి.. ప్రాంతీయ ఆర్థిక సంబంధాలు, సాంకేతిక సహకారాన్ని పెంపొందించే విధానాల కోసం పట్టుబట్టొచ్చు. అదేవిధంగా, బీహార్ అభివృద్ధి కోసం జేడీయూ వాదిస్తుంది. అభివృద్ధి ప్రాజెక్టులు, ఆర్థిక సాయం వంటి వాటిపై నితీశ్ పార్టీ దృష్టి సారించే అవకాశమున్నది. మరోపక్క, కేంద్ర మంత్రి వర్గంలో అవకాశం విషయంలో మహారాష్ట్రలోని మిత్రపక్షాలైన ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన పార్టీలు ఇప్పటికే తమ అసంతృప్తిని ప్రదర్శించాయి. అయితే, ఈ క్లిష్టమైన సంకీర్ణ ప్రభుత్వంలో చట్టం మోడీ దౌత్యపరమైన చతురతను పరీక్షిస్తుందనీ, భారతదేశ అంతర్జాతీయ వ్యూహాలు, జాతీయ లక్ష్యాలు, సంకీర్ణ ఆధారిత సూక్ష్మ నైపుణ్యాలను ప్రతిబింబించేలా చూస్తుందని నిపుణులు అంటున్నారు.

కొత్త సంకీర్ణ ఆధారిత మోడీ ప్రభుత్వం.. కూటమిలోని టీడీపీ, జేడీ(యూ) వంటి పార్టీలతో సహా, దాని విదేశాంగ విధానం సంకీర్ణ డైనమిక్స్ ద్వారా ప్రభావితమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. " టీడీపీ, జేడీ(యూ)లు వాటి ప్రాంతీయ ప్రయోజనాలు, రాజకీయ అజెండాలతో, భారతదేశ విస్తృత విదేశాంగ విధాన వ్యూహాన్ని ప్రభావితం చేస్తాయి. అలాగే, తమ ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను ముందుకు తీసుకురావచ్చు. ఉదాహరణకు, ఈ పార్టీలు తమ ప్రాంతాల నుంచి గణనీయమైన సంఖ్యలో ప్రవాస భారతీయులు విదేశాలలో ఉంటే.. అలాంటి దేశాలతో బలమైన సంబంధాల కోసం లేదా వారి ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలను డిమాండ్ చేయగలవు. ఒక పొందికైన, వ్యూహాత్మక విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తూ సంకీర్ణ డిమాండ్లను సమతుల్యం చేసుకోవటం మోడీ ప్రభుత్వానికి క్లిష్టమైన సవాలుగా ఉంటుంది" అని నిపుణులు చెప్తున్నారు.

సంకీర్ణ ప్రభుత్వం.. విదేశాంగ విధాన లక్ష్యాలను క్రమబద్ధీకరించడం సవాలుగా భావించవచ్చు అని అంటున్నారు. అయినప్పటికీ, చాలా ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతల జాబితాలో విదేశాంగ విధానం అగ్రస్థానంలో లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ సంకీర్ణ భాగస్వాములు అంతర్జాతీయ విధాన రూపకల్పనపై దృష్టి పెట్టకుండా.. తమ ప్రాంత ప్రయోజనాల కోసమే ఎక్కువగా ఆలోచిస్తాయని అంటున్నారు. అయితే, విదేశంగ విధానంలో ప్రాంతీయ పార్టీల వ్యవహారం మోడీ 3.0పై అంతగా ప్రభావం చూపకపోవచ్చనీ, ప్రభుత్వాన్ని అస్థిరపర్చటానికి ఇది బలమైన కారణం కాకపోవచ్చని నిపుణులు చెప్తున్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగ మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కేక్ కట్ చేసి మల్లు భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. మధిర పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మల్లు భట్టి విక్రమార్క కి జయ జయ హర్షద్వానాల మధ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మల్లు భట్టి విక్రమార్క 2018లో మధిర నుంచి గెలిచి. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో.లిప్రజాగొంతుకలిగా ప్రభుత్వంపై ప్రశ్నలు ఎక్కుపెడుతూ ప్రజల తరపున మాట్లాడారు. సీఎల్పీ నేతగా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడిచి తనదైన పాత్ర పోషించారు. పీపుల్స్ మార్చ్ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర చేసి.. ప్రజల కష్టాలు తెలుసుకుంటూ తామున్నామన్న అభయహస్తం ఇచ్చారు. ఆయన పాదయాత్రతో అటు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెంచటంతో పాటు ఇటు పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహాన్ని నింపారు భట్టి విక్రమార్క.

పీపుల్స్ మార్చ్ పేరుతో 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మధిర వరకు 1360 కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు. ఈ యాత్ర 17 జిల్లాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగింది. యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ.కష్టసుఖాలు తెలుసుకుంటూ.కాంగ్రెస్ పార్టీని జనాల్లోకి తీసుకెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటంలో భట్టి కీలక పాత్ర పోషించారు అని అన్నారు.





ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి .
## ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

శనివారం రోజున అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ, పెద్దపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత పాఠశాలలు అనేక రకమైన సమస్యలతో నడుస్తున్నాయి ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలంటే కనీస మౌలిక సదుపాయాలు విద్యార్థులకు సరిపడా టీచర్లు గదులు మూత్రశాలలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుటకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి, అటెండర్, స్కావెంజర్ స్లీపర్ వంటి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేని పక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ కల్వల శ్రీకాంత్, స్టాలిన్ ,ఆర్నకొండ సాయిరామ్, అజాద్ ,మల్యాల అశ్విన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చదువులో ఆణిముత్యాలు








ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నీట్ లో 620 మార్కులు సాధించిన %ూ%.ఆకాష్.జేఈఈ మెయిన్స్ లో లో 4113 ర్యాంక్ సాధించిన %ు%. భవ్య శ్రీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గురుదేవ్ విద్యాలయం లో నీట్ లో 620 మార్కులు సాధించిన చిరంజీవి %ూ%.ఆకాష్ తల్లిదండ్రులకు మరియు జేఈఈ మెయిన్స్ లో లో 4113 ర్యాంక్ సాధించిన చిరంజీవి %ు%. భవ్య శ్రీ తల్లిదండ్రులు చర్ల ఆంధ్రప్రభ విలేకరి,చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.తోటమల్ల రమణ మూర్తి దంపతులకు సన్మాన కార్యక్రమం మరియు చిరంజీవుల చే పాద పూజ కార్యక్రమం నిర్వహించబడ్డాయి. అలాగే చిరంజీవి ఆకాష్,భవ్య లను కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి ప్రసాద్, అకడమిక్ కో ఆర్డినేటర్లు ఎం.వి.సుబ్రహ్మణ్యం,జి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు సత్కరించారు.ఈ కార్యక్రమం లో సీఐ రాజు వర్మ ,ఎస్సై సూరి,ఎస్సై నర్సి రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ప్రధానోపాధ్యాయులు హెచ్ జి వి ప్రసాద్ మాట్లాడుతూ పట్టుదలతో , ఆత్మస్థైర్యం తో చక్కటి ఫలితాలను సాధించిన పిల్లలను అభినందించారు.వారి తల్లిదండ్రులను,వారు పడిన కష్టాన్ని కొనియాడారు.ఆకాష్, భవ్యలను ఉన్నత శిఖరాలను అందుకోవాలని, అందరికీ ఆదర్శ ప్రాయు లుగా నిలవాలని దీవించారు. చిరంజీవులు ఇద్దరినీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు దీవించి.అభినందించారు.

## పట్టించుకోని అధికారులు
## రోగాల రొంపిలో కాలనీవాసులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బోనకల్ మండల కేంద్రంలో మరి ముఖ్యంగా స్థానిక ఎస్సీ కాలనీలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య వ్యవస్థ చెత్త చెదారం మురికి నీరుతో దోమల లార్వాలు ఈగలతో నిండి ఉన్న డ్రైనేజీలు. సీజనల్గా వచ్చే అతిసారం డయేరియా డెంగ్యూతో విరేచనాలతో బాధపడుతున్న పలు కుటుంబాలు పలుచోట్ల ఇళ్ల ముందర ఉన్న డ్రైనేజీలను పూర్తిగా మట్టితో పూడ్చివేసినా అడగని గ్రామ కార్యదర్శి పూర్తిగా ప్రజారోగ్యాన్ని మరిచిన పాలకులు. సర్పంచుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ గాని మరి ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి గాని తమ సమస్యల పట్ల స్పందించకపోవడంపై కాలనీ వాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోని పరిస్థితి నెలకొని ఉంది ఈ విషయంపై ఇకనైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై స్పందించి ఎస్సీ కాలనీలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని ఎక్కడైతే డ్రైనేజీలు పూర్తిగా మూసివేశారో అధికారులు వాటిని దగ్గరుండి తెరిపించాలని కాలనీవాసులు విన్నవించుకుంటున్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి నిధులు విడుదల
## చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణంలో గల బాలికల పాఠశాల దగ్గర బాలికలు వెల్లె దారిలో డ్రైనేజ్ తో పిల్లలు నడిచే దారిలో చాలా రోజుల నుండి అవస్థలు పడుతున్నారు పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అట్టి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని 11వ వార్డు కౌన్సిలర్ మేకల అనురాధ నాయకులు రమేష్ బత్తిని భూమయ్య కోరారు

## ఖమ్మం, భద్రాద్రి జిల్లాలకు నూతన కలెక్టర్లు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఖమ్మంలో పనిచేస్తున్న గౌతమ్ స్థానంలో పెద్దపల్లి ఇవ్వలేదు.జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న ముజామ్మిల్ ఖాన్ వచ్చారు. ఇక భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక అలా బదిలీ కాగా.. ఆమె స్థానంలో జితేశ్ వి. పాటిల్ కలెక్టర్గా నియామకమయ్యారు. అయితే బదిలీ అయిన కలెక్టర్లు గౌతమ్, ప్రియాంకకు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు.

## తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ లో
## కీలక పాత్ర పోషించిన మారగోని శ్రీనివాస్ గౌడ్

వలిగొండ జూన్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆనాడు సకల జనులు చేస్తున్న ఉద్యమంలో భాగంగా వలిగొండ మండలంలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఆనాటి ఉస్మానియా క్యాంపస్ విద్యార్థి నాయకులు ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని మండలంలో అనేక కార్యక్రమాలు చేస్తూన. క్రమంలో పోలీసులు ఎలా నయినా విద్యార్థి లోకాన్ని కట్టడి చేయాలని ఉద్దేశంతో విద్యార్థి జేఏసీ అధ్యక్షులుగా ఉన్న మారగోని శ్రీనివాస్ గౌడ్ పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం జరిగింది. ఉద్యమంలో భాగంగా మండలంలో కాలేజీలు స్కూల్లు బంద్ పెట్టించడమే కాకుండా విద్యార్థుల.ను. ఉద్యమం. వైపు మళ్లించడం జరిగింది. మారగోని శ్రీనివాస్ గౌడ్ అప్పటికి విద్యార్థి దశలో ఉంటూ అతను అనేకసార్లు కేసులు కోర్టుల చుట్టూ తిరుగుతూ 9 సంవత్సరాలు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోయిన ప్రస్తుతం. ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్న శ్రీనివాస్ గౌడ్ కు ఉద్యమ వందనాలు తెలుపుతూ వలిగొండ ఉద్యమకారుల ఫోరం అభినందనలతో

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం



## - నులిపురుగులను నిర్మూలిద్దాం...

ఎంపీడీవో అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

జూన్ 20వ తారీకున జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర మండల డెవలప్మెంట్ అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగినది.

ఈ సమావేశంలో దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ మాటూరు పేట, దెందుకూరు పీ హెచ్ సి పరిధిలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ(15,203) పిల్లల్లో వచ్చే నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్ ద్వారా మింగించడం జరుగుతుంది. ఒకటి నుండి రెండు వయసు గలవారికి 1/2టాబ్లెట్ క్రష్ , రెండు నుండి మూడు సంవత్సరాల వయసు గల వారికి 1టాబ్లెట్ క్రష్ మూడు నుండి 19 సంవత్సరాల వయసుగలవారికి1టాబ్లెట్ . భోజనము తర్వాత నమిలి మింగించవలెను. దీనివలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అనారోగ్యంతో ఉన్న పిల్లలకి ఇవ్వకూడదు. వైద్యుల సూచనల మేరకు ఇవ్వవలెను.20వ తారీకు తీసుకొని పిల్లలకు మరల 28వ తారీకు ఇవ్వటం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూకలెక్టర్ ఆదేశం మేరకు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో హెడ్మాస్టర్లకు తెలియపరచడం జరుగుతుందని,అందరి పిల్లలకు ఈ టాబ్లెట్ వేయడం జరుగుతుందనితెలియపరిచారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ సత్యవతి,సుజాత, యం ఎల్ ఎహె పి ఐశ్వర్య, జోత్స్న, మున్సిపల్ అధికారులు హెల్త్ సూపర్వైజర్స్ భాస్కరరావు, లంకా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాదిరిగా
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో పెన్షన్లు
## తక్షణమే పెంచాలి...

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పరిష్కరించడంతో నిర్లక్ష్యం చేస్తోందని రాయికల్ మండల ఇటిక్యాల గ్రామ బీసీ సంఘ ఆర్గనైజింగ్ చైర్మన్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నీటి మూటలను తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన కాంగ్రెస్ పార్టీ, 191 రోజులు గడిచినా ఆచరణలో మాత్రం విఫలమైందనిలిఆయన అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా, వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ. 4వేలు, దివ్యాంగులకు రూ. 6వేలు పెంచుతూ తక్షణం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కుటుంబానికి సాయం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాడరపు అనిల్(24) నిరుపేద కుటుంబం. ఇతడు రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తూ అకస్మాత్తుగా 20 రోజుల కిందట చనిపోవడంతో ఇతని భార్య నందిని (21) కూతురు(8) నెలల పాప ఉన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబానికి ఉదయం ఫౌండేషన్ తరపునా 25 కిలోల బియ్యం తో పాటు 15 రకములు నిత్యవసర వస్తువులు నెలకి సరిపడా మరియు వెయ్యి రూపాయల నగదు అందజేశారు ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలు అన్నారుఈ కార్యక్రమంలో ధనకంటి ఈశ్వర్, పంచాతి రాగవ, కడ శ్రీధర్, మాండ్ల రాజేష్, స్వామి ముద్దం పాల్గొన్నారు.

# అద్దంకి రవి ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మధిర శాసనసభ్యులు జనహృదయనేత గౌరవ మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా సేవా సదనం లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిబద్ధతతో పట్టుదలతో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తలెత్తుకునే విధంగా అధికారాన్ని తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడి డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగిన మన మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మరెన్నో జన్మదినాలు జరుపుకొని ఉన్నత స్థాయిలో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యం బాబు నిడమానూరు వంశీకృష్ణ ఎస్సీసీ సెల్ మండల అధ్యక్షుడు ధారా బాలరాజు ఎర్రగుంట రమేష్ పారుపల్లి విజయ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు బుల్లెద్దు రాజేంద్ర ఆదిమూలం శ్రీనివాస్ వనజ యశోద రూతమ గద్దల నాని గద్దల రాజా షేక్ జానీ యూత్ నాయకులు పోచపల్లి గోపి గొల్లమందల పృథ్వి కత్తి పుల్లారావు పమిడి కృష్ణ మైలవరపు చక్రి మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుడియా బాపు మహోత్సవం సందర్భంగా కోలాటం ఆడే మహిళలకు గజ్జెలు పంపిణీ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం,రంగుండ్ల గ్రామంలో బుడియా బాపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.రంగుండ్ల గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై బుడియా బాపు స్వామి ని దర్శించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిఅదేవిధంగా హనుమాన్ మందిరాన్ని కూడా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.మహిళలు పాండురంగా రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది మరియు అదే విధంగా దిలీప్ రెడ్డిని కూడా శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, తాజా మాజీ నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి,ఇస్రం లింగస్వామి, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, నితిన్, కోలాటం ఆడే మహిళలు మరియు రంగుండ్ల గ్రామ కమిటీ పెద్దలు పాల్గొన్నారు

# చదువులో ఆణిముత్యాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నీట్ లో 620 మార్కులు సాధించిన పి.ఆకాష్.జేఈఈ

మెయిన్స్ లో లో 4113 ర్యాంక్ సాధించిన టి.భవ్య శ్రీ

జెఈఈ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని గురుదేవ్ విద్యాలయం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శనివారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చర్ల సిఐ రాజు వర్మ, ఎస్ఐలు టివిఆర్ సూరి, నర్సిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఐఐటీలో సీటు సాధించడం చదివిన విద్యార్థులు అభినందనీయమని, విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు.అభినందనీయులని అన్నారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన తోటమల్ల. భవ్యశ్రీ, ఆకాష్ లు భవిష్యత్తులో కూడా మంచిగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ విద్యాలయం ప్రిన్సిపల్ హెచ్.జి.వి. ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్ ఎం.వి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు.విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన చిహ్నాం పై మా సూచనలుగౌరవనీయులైన మండల తహశీల్దార్ కి విజ్ఞాపన



ప్రజా గొంతుక ప్రతినిధి :

షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ, ఆ స్థానంలో కొత్త చిహ్నాంతీసుకురావాలని ప్రకటించడాన్ని గమనించాం, దీన్ని మేమూ స్వాగతిస్తున్నాము. వివిధ పార్టీల నుండి, సంస్థల నుండి కూడా

ప్రతిపాదనలు తమ ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలుసుకున్నాం. అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుండి కూడా రాష్ట్రప్రభుత్వానికి ఒక చిహ్నాన్ని ప్రతిపాదిస్తున్నాం.

మేము ప్రతిపాదిస్తున్న ఈ చిహ్నాంలో ని గొప్పతనం ఏమిటంటే... ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన ఉస్మానియాయూనివర్సిటీ ని మరియు దాని నుండి గౌరవ డాక్టరేట్ తీసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేడ్కర్ ని ఈ చిహ్నాంలోఉంచాము. ఇది మన తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ ఎంతో గంభీరమైన విషయం మరియు అగ్రవర్ణ భూస్వామ్య పాలకవర్గ

పై అణగారిన వర్గాల రాజ్యం కోసం, హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న, సమ్మక్కసారలక్క ల చిత్రాలను కూడా ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదిత చిహ్నాం లో ఉంచాము.ఈ ప్రతిపాదిత చిహ్నాంలో ఉంచిన ఈ ఆరు చిత్రాలు సమాజంలో సమానత్వ భావనని, పీడిత వర్గాల యోధులపోరాట స్ఫూర్తి కనిపిస్తుంది, భావి తరాల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి అవుతుంది. తెలంగాణ వైభవోపేతమైన సాంస్కృతిక

వారసత్వానికి ప్రతీక అవుతుంది. కాబట్టి ఈ చిహ్నాన్ని తమ ముందు(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు) ధర్మ సమాజ్ పార్టీగామేము ప్రతిపాదిస్తున్నాం. తప్పకుండా దీనిని ఆమోదించి మీకు మీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల సమానత్వ భావనఉందని తెలియజేయండి.ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు మామిడి రవి ఉపాధ్యక్షులు లింగాల గోవర్ధన్ నాగయ్య లక్ష్మణ్ వంశీ శేఖర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల మోత-తల్లిదండ్రులకు ఫీజుల వాత

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

అన్నం ప్రవీణ్ కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి

ప్రభుత్వ నిబంధనలను జీవోలను పెడచెవిన పెడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను తల్లిదండ్రులను తీరని నష్టానికి గురి చేస్తున్నాయి.,

ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యా కమిటీ సమక్షంలో ఫీజులను నిర్ణయించాలి తప్ప, లాభార్జనే ధ్యేయంగా, వారి ఇష్టారాజ్యంగా ఫీజులు నిర్ణయించుకొని తల్లిదండ్రుల పాలిట శాపంగా మారాయి ఈ ప్రైవేట్ విధ్యా సంస్థలు.,

ప్రభుత్వ అనుమతి లేకుండా పెద్ద పెద్ద అక్షరాలతో రంగురంగుల డిజైన్లతో మైమరచిపోయే అబద్ధాలతో సీబీఎస్ఈ, ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ కరికులం అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేస్తూ వారి పాఠశాలలో చేర్చుకొని కనీస ప్రమాణాలు పాటించకుండా అర్హత లేని సిబ్బందిచే బోధిస్తూ నాణ్యతలేని విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు.,

మార్కెట్లో 500 నుంచి 1000 రూపాయలు విలువచేసే పాఠ్యపుస్తకాలను 5000ల నుంచి 10000ల వరకు అమ్ముతూ ఆ పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అంటగట్టేందుకు సిద్ధమైన ప్రైవేటు విద్యాసంస్థలు బుక్ స్టాల్ లతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులకు నష్టం చేసే ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని తెలియజేశారు.,

ప్రైవేట్ విద్యాసంస్థలకు ఫీజుల మీద ఉన్న ధ్యాస పాఠ్య పుస్తకాల ద్వారా అక్రమంగా అధిక డబ్బులకు అమ్ముకుంటున్న దానిమీద ఉన్న సోయి విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్య పట్ల వారికి అందించే మౌలిక సదుపాయాల పట్ల ఎందుకు బాధ్యత లేదని అన్నం ప్రవీణ్ ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రశ్నించారు.,

కాలం చెల్లిన పాఠశాల వ్యాన్లను ఉపయోగిస్తూ అనుభవం లేని డ్రైవర్లను నియమించి ఆ వ్యాన్లలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నం ప్రవీణ్ తెలిపారు.,

విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులకు అందించాల్సినటువంటి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులు, హెచ్ఐవి, బాధిత వర్గాల విద్యార్థులకు 25% పాఠశాల కోటాలో ఉచిత విద్యను అందించాల్సి ఉన్న ఎందుకు అందించడం లేదని తక్షణమే దానిమీద వివరణ ఇవ్వాలని అడిగారు.



కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థిగా తెలంగాణ ఉద్యమకారునిగా విద్యాశాఖ అధికారులకు సూచిస్తున్నా .,ఈ అంశాల పట్ల వెంటనే స్పందించాల్సిన వంటి అవసరం ఉందనీ అన్నం ప్రవీణ్ న్యాయబద్ధంగా కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన నిర్లక్ష్యం ఇప్పుడు చేస్తే ఊరుకోమని అన్నం ప్రవీణ్ హెచ్చరించారు.,

ప్రభుత్వ జీవోలను పాటించేలా ప్రభుత్వ నిబంధనలను ఆచరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనల పట్ల జీవోల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి విద్యాసంస్థలపై వెంటనే గుర్తింపు రద్దు చేసే శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాధికారులను అన్నం ప్రవీణ్ కోరారు.

వెంటనే ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే తదుపరి జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయనున్నట్లు అన్నం ప్రవీణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి అన్నం ప్రవీణ్ తో పాటు బిజిగిరి శ్రీకాంత్, గైకోటి రాజు, బుడిగే శ్రీకాంత్, కారింగుల రాజేందర్, యెబుషి అజయ్, పచ్చిమట్ల భాను, దిలీప్, పోతరాజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టైల్స్ షాప్ ప్రారంభోత్సవానికి హాజరైన బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి హాలియా మున్సిపాలిటీ

హయత్ నగర్ లోని కజారియా టైల్స్ షాప్ ప్రారంభోత్సవానికి భాస్కర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హైదరాబాద్, హయత్ నగర్ లో కజారియ టైల్స్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, ఆదిరెడ్డి, హరిష్ రెడ్డి, శ్రీనివాస్, కొంపల్లి సీతారామ చంద్ర స్వామి గుడి చైర్మన్ రాజయ్యా, అబ్దుల్ కరీం, సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...

## జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వర్చువల్ గా

# జరిగే ప్రోగ్రామ్ కు హాజరుకానున్న కేంద్రమంత్రి సోమన్న

- పీఎం కిసాన్ యోజన రైతులకు ఓ వరం

-18 న వారణాసిలో ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం.

- రైతులందరూ 18న జమ్మికుంట లో జరిగే ప్రోగ్రాంలో పాల్గొనండి...

- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 18న ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం నేపథ్యంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో వర్చువల్ గా జరిగే ప్రోగ్రాం ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్చువల్ గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర జల, రైల్వే సహాయక మంత్రి వి సోమన్న హాజరవుతారని తెలిపారు. జమ్మికుంటలో జరగబోయే కార్యక్రమాన్ని రైతులందరూ విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా 17వ విడుత కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇన్స్టాల్మెంట్ కు సంబంధించిన ఫైల్ పైనే మూడోసారిగా ప్రధానమంత్రి మోడీ సంతకం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా మిలియన్ల రైతులకు పెట్టుబడి కోసం ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సమయం ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడికి ఇది బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీక్ శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు రావు ప్రభాకర్ అనిల్ ప్రశాంతి జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జిల్లా



ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జిల్లా కిషన్ మోర్చా మాడుగుల సమ్మిరెడ్డి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు పల్లపు రవి దొంతల రాజకుమార్ పరిపెల్లి కొండల్ రెడ్డి కైలాసకోటి గణేష్ మోతే స్వామి అప్పం మధు యాదవ్ ఇటుకల స్వరూప భీమిలి కిషన్ రావు మోడం రాజు గిరవని విజేందర్ మేక సుధాకర్ రెడ్డి రాచపల్లి ప్రశాంత్ గర్రెపల్లి నిరుపా రాణి దేవులపల్లి నవీన్ బచ్చు శివకుమార్ రవీందర్ బద్రి యాంసాని సమ్మయ్య కొండపర్తి ప్రవీణ్ రాపర్తి ప్రవీణ్ కేశ స్వరూప రాపర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

## వర్షాలు కురువాలని కప్ప తల్లి ఆట



ప్రజాగొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

జమ్మికుంట మండల అధ్యక్షులు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడారు.ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ వర్షకాలం మొదలై సుమారు నెలరోజులు గడుస్తున్న మన ప్రాంతాలలో ఇప్పటి వరకు వాన జాడలేదు రైతులు పత్తి విత్తనాలు పెట్టి వాన రాక కోసం ఆ వాణరుడు కరుణించారని తొలకరి వాన కురవాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. పెట్టిన విత్తనాలు మొలకెత్తక పోతే రైతులు నష్ట పోవాల్సి ఉంటుంది, రైతు క్షేమంగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని పూర్వకాలంలో మన పెద్దలు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడేవారని అదే తీరున నేడు అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ వీదిలో అంబాల రజనీకాంత్ కప్పతల్లి ఆట ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు వోల్లాల మురళి, యాదగిరి, సంపత్, దొడ్డి రాజు , చిరంజీవి, శ్రీనివాస్, సురేష్, రాజు కుమార్, నరేష్ , రాజు,శ్రీకాంత్, రాజేష్ ,సంతోష్, ఐలయ్య, రాజకుమార్ ,రాజు, కుమారస్వామి , సుమంత్, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాలనలో ఆఖరి సర్వసభ్య సమావేశం
## యధావిధిగా సాగిన ఉన్నతాధికారుల సమక్షంలో



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఉన్నతాధికారుల సమక్షంలో ఎలాంటి లోటు పాట్లు సర్వసభ్య సమావేశం జరిగింది మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు ఆఖరి శీల సర్వసభ్య సమావేశం కాబట్టి ఐదు సంవత్సరాల అనుభవాలను చెప్పుకుంటూ వారు చేసిన పనులను గుర్తుకు చేస్తూ రాజకీయాలు మారుతూ ఉంటాయి వ్యక్తులు మారుతూ ఉంటారు ఉన్నత అధికారులు ప్రజలకు మేలు చేస్తూ మీరు ఎల్లవేళలా తోడుండాలని కొంతమంది ఎంపీటీసీలు వాళ్లకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్లోళ్ల అనసూయ మండల తాసిల్దార్ పురుషోత్తం ఎంపీడీవో మరియు ఎంపిటిసిలు ఉన్నత అధికారులు ఎందరో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు అదేవిధంగా లాస్ట్ సమావేశం కాబట్టి శాలువాలతో ఉన్నతాధికారులకు శాలువాలతో సత్కరించి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు...

## కనుమరుగయ్యే పరిస్థితు లో ఉన్నస్మశాన వాటిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం తేగడ గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీ పక్కన ఉన్న స్మశాన వాటిక నేడు ఆక్రమణ కు గురి అయ్యి భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితులలో ఉన్నది. ఈ స్మశాన వాటికను ఎస్సీ కాలనీవాసులకు కొన్ని సంవత్సరాల నుండి వాడుకలో ఉన్నది అయితే గతంలో ఈ స్మశాన వాటిక ఆక్రమణలకు గురి అవుతున్నదని రెవిన్యూవారికి ఫిర్యాదు చేసినప్పటికీ,వారు అప్పుడు శాశ్వత పరిష్కార మార్గం చూపించలేదు. నేడు చర్ల మండలంలో పెరిగిపోతున్న మట్టి మాఫియా తో పాటు, స్మశాన వాటిక చుట్టుప్రక్కల ఉన్న రైతులు ఆక్రమించుకుంటూ వచ్చి స్మశాన వాటిక కనుమరుగయ్యే పరిస్థితికి తీసుకువచ్చారు.ఇకనైనా అధికారులు తమ గోడు విని స్పందించి స్మశాన వాటికను ఆక్రమణల నుంచి కాపాడి స్మశాన వాటికను సర్వే చేయించి అక్కడ ఎంత భూమి అయితే ఉందో దాని అంతటిని కొలిచి గ్రామపంచాయతీ ఇవ్వవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## మనస్థాపంతో గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి



ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//కుటుంబ కలహాలతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్మట మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో జరిగింది వివరాల్లోకి వెళితే గుంటూరు పల్లి గ్రామానికి చెందిన జంగాల భీమయ్య వయస్సు 64 సంవత్సరాలు అతనికి ఇద్దరు కొడుకులు ఓ కూతురు ఉన్నారు కాగా చిన్న కోడలు కొడుకు ఇద్దరి మధ్య గొడవ కారణంగా పుట్టింటికి వెళ్ళిపోగా కొడుకు ఒక్కడే ఉంటున్నాడు అంతేకాకుండా భూమయ్య ఆర్థికంగా లేకపోవడం కూతురి వివాహం కాకపోవడం ఇవన్నీ మనసులో పెట్టుకుని మనస్థాపానికి గురై తన ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం జనగామ ఏరియా హాస్పిటల్కు తీసుకుపోగా అక్కడ చనిపోయారు. భూమయ్య భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్మెట హెడ్ కానిస్టేబుల్ హిదయత్ అలీ కేసు నమోదు చేసినారు.

### భట్టి విక్రమార్కకు తెలంగాణ స్టేట్ మెడికల్
## కౌన్సిల్ కో-ఆప్షన్ మెంబర్ డాక్టర్ రాజీవ్ జన్మదిన శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కో-ఆప్షన్ మెంబర్ డాక్టర్ రాజీవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అటు ప్రజా భవన్ లో భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో 50 కిలోల కేకును డిప్యూటీ సీఎం కట్ చేశారు. పార్టీ శ్రేణులు అభిమానుల రాకతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. అంతకుముందు ప్రజా భవన్ లోని పోచమ్మ దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి భట్టి విక్రమార్క పూజలు చేశారు.

## ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక,విద్యుత్ శాఖ.ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క.జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు.భద్రాచలం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో పాలు పండ్ల పంపిణీ నిర్వహించారు. మరియు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఇర్పా శాంతా,వైస్ ఎంపీపీ ముత్యాల స్వాతి,పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రవి,ఎంపీటీసీలు సీత,పద్మ,సర్పంచులు,వార్డ్ మెంబర్లు, లిసీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, విజయ్ నాయుడు పుల్లారావు, సోడేచలపతి, నల్లపు శేషగిరి, ఇర్పా శ్రీను,సుందరి సురేష్,భాస్కర్ రావు,రామకృష్ణ,సతీష్,ఎస్సీ సెల్ నాయకులు సాల్మన్ రాజ్,వరప్రసాద్,యూత్ కాంగ్రెస్ నాయకులు రాము,పండు, విద్యాసాగర్,హరిబాబు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...
## ఘనంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.....

ప్రజాగొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో

పేదల రక్షణ కవచం, ఆయనే ఒక ధైర్యం, ఆయనే నమ్మకం, నిజాయితీకి నిలువెత్తు రూపం, అపర చాణక్యుడు, పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తెలంగాణ ప్రజల సమస్యపై గళమెత్తి, తెలంగాణ ప్రజా పాలనకు దోహదపడిన మన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా జమ్మికుంట కేంద్రంలోని స్పందన అనాదాశ్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, అంతేకాకుండా కేక్ కటింగ్,స్వీట్లు, పండ్లు, చాక్లెట్లు , బిస్కెట్లు పంపిణీ చేశారు.ఆయన ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆయన అన్నారు. ఉపముఖ్యమంత్రి కాకుండా ఇంకా ఉన్నత స్థాయి పదవులు చేకూర్చాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, ఎండి రంజాన్, యాట్ల అశోక్, దొడ్డే నవీన్,సతీష్ రెడ్డి, అశోక్, సంపత్, ఉడుత వెంకటేష్, మహేష్ ,అంజిరెడ్డి, అఫ్రోజ్, రోమాల రాజు కుమార్, మైస సురేష్, ఫయాజ్, సల్లు బాబా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి 25,000 వేలు విరాళం

### -స్వామి అన్న ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):





వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం అంతారం, అనంతసాగర్ గ్రామ పరిధిలోని చెరువు ముందలి తాండ గుడి నిర్మాణానికి 25,000 వేలు అదేవిధంగా అనంతసాగర్ పరిధిలోని గోరిగడ్డ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,స్వామి అన్న ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి 16,000 వేల రూపాయలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి ఎల్లప్పుడూ నా వంతు సహకారాలు అందిస్థానని అన్నారు. చెరువు ముందలి తాండ,గోరిగడ్డ తండా గ్రామంలోని గుడి పునర్నిర్మాణానికి నా వంతు సహకారాలు ఇకముందు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్,మాజీ సర్పంచ్ రవిలాల్,తమ్మలి రాంచంద్రయ్య, అంగూర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తండా గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం



మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్ రాంరెడ్డి దంపతులు ఎంపీనీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్





**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బీజేపీ నాయకులు చేవెళ్ల ఎంపీగా అఖండ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కులకచర్ల మండలంలో చాలామంది కార్యకర్తలు నాయకులు నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినందుకు మీ అందరికీ ఏప్పుడు ఏ అవసరమున్న నేనున్నా అంటూ భరోసాని ఇవ్వడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, యువమోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు, నరసింహారెడ్డి, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయినీ భీమయ్య, మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి, రెడ్డి రవిచందర్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చీపిరి బచ్చయ్య, జక్లపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 19న జాబ్ మేళా నిర్వహణ ...

**– జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని ఎం.ఎస్.ఎన్. లేబరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 19న బుధవారం రోజున ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.ఎస్. ఎన్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో 70 టెక్నికల్ ట్రైని పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ ఎం.పి.సి., బై.పి.సి., ఎం.ఎల్.టి., పి.హెచ్.టి లలో ఒకే 2023-24 సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, వీరి వయస్సు 20 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు. ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 11 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సంబంధిత విద్యార్హత కలిగిన వారు జూన్ 19న ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9885824326, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీ బస్ సర్వీసుల సంఖ్యను పెంచాలి.

**-పి వై ఎల్.. పి ఓ డబ్ల్యు..**

వైరా ప్రాంతం నుండి నిత్యం వివిధ పనులకు వెళ్లే ప్రయాణికులకు బస్ సర్వీసుల సరిపడా బస్ సర్వీస్ లు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజల రవాణా సౌకర్యం దృష్టిలో పెట్టుకొని టి.జి ఆర్ టి సి, బస్సు ల సంఖ్యను పెంచి సర్వీసు లను నడపాలని పి వై ఎల్, పి ఓ డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో వైరా బస్టాండ్ కంట్రోల్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు మంచి పథకమె అయినప్పటికీ ప్రజలకు సరిపడా సర్వీస్ లు పెంచకుండా ప్రయాణికులను ఇబ్బందులగురి చేసి మహా లక్ష్మి పథకం మహిళకు దూరం చేసే విదంగా మారింది అని వారు అన్నారు ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు అధిక సంఖ్య లో గడప దాటి ఇప్పుడిప్పుడే స్వయకృతంగా తమ పనులు రీత్యా బయటకు వస్తున్నారు, స్కూల్, కాలేజ్ లు ప్రారంభం కానున్నాయి దీంతో స్కూళ్లకు కాలేజీలు, కార్యాలయాలు ప్రజలు ఉద్యోగస్తులు మ ప్రయాణికులు బసు ల కోసం గంటల సమయం వేచి చుసిన బస్లు కిక్కిరిసి పోవడం తో తమ గమ్యాలు టైం కి హాజరు కాలేక పోతున్నారు, బస్ ప్రయాణం లో కిక్కిరిసి ప్రయాణికులు ఉండటం కారణంగా సడెన్ బ్రేక్స్ వేసినప్పుడు ఒకరి మీద ఒకళ్ళు పడి ఇంటర్నల్ దెబ్బలు తగిలి ప్రమాదల బారిన పడుతున్నారు, ఈ మధ్య కాలం లో కొణిజర్ల సెంటర్లో డి మార్ట్ లో పని చేసే లేడి వర్కర్ ఫుట్ పాత్ ప్రయాణం వలన ప్రాణాలు పోయిన సందర్భలు ఉన్నాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు బస్సులు సమయానికి రాక బస్సు వచ్చినా కనీసం నిల్చొనే స్థలమైనా ఉండక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వారన్నారు.. ప్రయాణికులు సంఖ్య కి




అనుగుణంగా బస్ ల సంఖ్య పెంచాలని ప్రతి ఊరుకి పల్లెవెలుగు బస్ సర్వీస్ లు నడపాలని లేని పక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ వినతిపత్రం కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ జిల్లా ఉపాధ్యక్షులు మందా సురేష్ పి ఓ డబ్ల్యు నాయకులు పరమేశ్వరి మహాలక్ష్మి మాస్ లైన్ నాయకులు సీఐ పుల్లయ్య, అర్జున్ రావు బాబు నారాయణ హనుమంతురావు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



**– జిల్లాల ప్రశాంత్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి**

**ప్రజా గొంతుక /ఓదెల :**

పెద్దపల్లి జిల్లాలోని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా విద్యాధికారి డి ఈ ఓ మాధవికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వాన్ని మోసం చేశారని అన్నారు. అదేవిధంగా అట్టి ఓ ప్రైవేటు పాఠశాల మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు చేస్తున్నారని పర్యవేక్షణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అట్టి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్ రతన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



**– జిల్లాల ప్రశాంత్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి**

**ప్రజా గొంతుక /ఓదెల :**

పెద్దపల్లి జిల్లాలోని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా విద్యాధికారి డి ఈ ఓ మాధవికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వాన్ని మోసం చేశారని అన్నారు. అదేవిధంగా అట్టి ఓ ప్రైవేటు పాఠశాల మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు చేస్తున్నారని పర్యవేక్షణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అట్టి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్ రతన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇక మీరు బీజేపీ నేతల కాళ్లు పట్టుకోవడమే మిగిలి ఉంది'

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఈ మేరకు సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా పోస్టు పెట్టారు."తెలంగాణ అబద్దాల బ్రాండ్ అంబాసిడర్ అగ్గి పెట్టె హరీష్ రావు.. ఏపీ ముఖ్యమంత్రి బాబు గారి పింఛన్ల నిర్ణయంపైన మీ ప్రశంస.. ఆయన వెనకాల ఉన్న బీజేపీ పైన భక్తితో అని అందరికీ తెలుసు. బీజేపీ పాలిత ఒడిశా ప్రభుత్వం ధాన్యంపై క్వింటాకు రూ.1000 బోనస్ ఇస్తుంది అని మీరు చెప్పిన అబద్ధం బీజేపీ కోసం మీరు చేసే దిగజారుడు రాజకీయాన్ని బట్టబయలు చేస్తుంది. మీరు బీజేపీ కాళ్లు పట్టుకోవడమే తక్కువ. నేను చెప్పేది అబద్ధమైతే రోడ్డెక్కి బీజేపీ పైన మన తెలంగాణ హక్కుల గురించి కొట్లాడు. ఒక్కటే గుర్తుపెట్టుకోండి.. గత పదేళ్ళలో మీరు చేసిన అవినీతి నుండి కాపడుకోవడం కోసం బీజేపీతో కలిసే మీ ఎత్తుగడలో భాగంగా ఇతర రాష్ట్రాల ముందు తెలంగాణాని చిన్నగ చేస్తే ప్రజలు సహించరు. మీరు తెలంగాణకు చేసిన దగా ప్రజలు మరువలేనిది క్షమించారానిది. మీ స్వార్థ రాజకీయాలకు ప్రజలు బలిపశువులు కావడానికి సిద్ధంగా లేరు. మీ ఊసరవెల్లి రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పే లోక్ సభలో సున్నా" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి సోషల్ మీడియా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఇల్లందకుంట ఆర్యవైశ్య సత్రంను సందర్శించిన N R I



ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ కు %చీ = ×% వాసవి అసోసియేషన్ %జూచీచీజుజు×జఖు జనూ్రాజు=% వారు కాసం ప్రవీణ్ జ్యోతి అనంతుల వంశీకృష్ణ నవ్య విచ్చేసి మన సత్రాన్ని సందర్శించి న సందర్భంగా ఇల్లందకుంట అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ లో లక్ష్మీ పూజ చేయడం జరిగింది మన సత్రాన్ని సందర్శించి వారు మనకు కొన్ని కిచెన్ కు సంబంధించిన శాశ్వత వస్తువులు సమకూర్చడం జరిగింది వ్యవస్థాపక అధ్యక్షులు ఎలుగురి రమేష్ , అధ్యక్షులు కాసం నాగరాజు , సెక్రెటరీ సుద్దాల శ్రీనివాస్ దొడ్డ వెంకటేశ్వర్లు , రేణికుంట్ల రాజు గుండా శ్రీనివాస్ గారు సూదం సత్యం కాసం శ్రవణ్ ,తాటిపల్లి సునీల్ కుమార్ , భాగ్యలక్ష్మి శ్రీనివాస్ గారు, ఖమ్మంపాటి శివశంకర్ , కండెం వేణు దేవునూరి వెంకటేశ్వర్లు గుడివాడ వెంకట సతీష్ చిదురాల వెంకటేశ్వర్లు వంగల ప్రవీణ్ మాడిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు కాసం శ్రావణ మాట్లాడుతూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇదేవిధంగా ఇంక ముందు కూడా %చీ = ×% వారు మన సంస్థాన్ కు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించగలరని కోరారు.

## ప్రాథమిక పాఠశాలలో అక్షరాబ్యాసం







**ఓం నమఃశివాయ నామస్మరణతో చిన్నారి బాలబాలికలకు సామూహిక అక్షరాబ్యాసం**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బిందెంగడ్డ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ,చిన్నారి బాల బాలబాలికలకు తల్లిదండ్రులు,గ్రామ పెద్దల సమక్షంలో ఉపాధ్యాయులు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోష్ తమ సొంత డబ్బులతో పిల్లలకు పలకలు మరియు నోట్ బుక్స్ డొనేట్ చేయడం జరిగింది. ముఖ్యంగా మా పాఠశాలలోని విద్యార్థులు 5 మంది మోడల్ స్కూల్ పరీక్ష రాయగా అందరూ అందులో ఉత్తీర్ణులు అయ్యి సీట్ సంపాదించుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మా పాఠశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అందుకు గాను వారికి పాఠశాల తరుపున చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుమ , చైర్మన్ సత్యమ్మ , వెంకటేశ్వరి , అంగన్వాడీ టీచర్,పిసి వెంకటయ్య,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి దారుణంగా చంపిన నిందుతుడుని భహిరంగ ఎన్‌కౌంటర్ చేయాలి

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్లు వద్ద ఆరు ఏళ్ల చిన్నారి కి కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి దారుణంగా చంపిన నిందుతుడు కి భహిరంగ ఎన్‌కౌంటర్ చెయ్యాలని రాష్ట్ర డిజిపి కి తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ మోబిన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధిత తల్లి తండ్రులకు ప్రభుత్వా పరంగా అధుకోవలని సీఎం రేవంత్‌రెడ్డిని కొరారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ మన్నన్. మీర్ నజీమోద్దీన్. వసీమ్ రాజా సయ్యద్ సలావుద్దీన్ ఎండీ హబీబ్. షఫీక్ అహ్మద్. ఎండీ నిజాం. కలీం. షహీద్ పాల్గొన్నారు.

## వారి ఉసురు తగిలే కేసీఆర్ పతనం అయ్యారు

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్**



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

బీఆర్ఎస్ పాలనలో బడుల పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తెచ్చాను అని గొప్పలు చెప్పుకునే కేసీఆర్.. విద్యను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యను పాతరేసి కార్పొరేట్ మయం చేశారని అన్నారు. ఆ పేద పిల్లల ఉసురు తగిలే ఓటమి చెందారని చెప్పారు.గడిచిన పదేళ్లలో 36 మంది హాస్టల్ విద్యార్థులు చనిపోయారని అన్నారు. సర్కార్ పాఠశాలలు మూసివేసి రాక్షస ఆనందం పొందారని మండిపడ్డారు. బడులు మూసేసి బార్లు తెరిచి తెలంగాణను తాగుబోతులకు అడ్డాగా మార్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజాపాలన మొదలైందని గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. ఏనాడూ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించలేదని అన్నారు. పేద విద్యార్థులకు విద్య దూరం కాకూడదు అనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడులను ప్రోత్సాహించేలా ప్రణాళికలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు.

## యువతలో మార్పు దిశగా వలిగొండ పోలీస్

**వలిగొండ జూన్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి**



వలిగొండ మండలంలో ఎవరైనా యువత పెడదారి బట్టి గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడినట్టు అయితే వారు తమ పద్ధతి మార్చుకోవాలని వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలిపారు. ఒకవేళ ఎవరైనా గంజాయి మత్తు పదార్థాలు అమ్మినట్లయితే వారి సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా. ఉంచుతామని ఎస్సై తెలిపారు గంజాయి డ్రగ్స్ మత్తులో పడి యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు అలా ఎవరైనా గంజాయి డ్రగ్స్విక్రయించినట్లయితే. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వేలం పాటలో పశువుల
## అంగడి దక్కించుకున్న బొడిగం వెంకట్ రెడ్డి



**పశువుల అంగడి వేలం రూ. 3.89 లక్షలు..**
**ప్రజా గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండల కేంద్రంలోని పశువుల అంగడి వేలం స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీవో రఘురామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలంలో మండల కేంద్రానికి చెందిన బొడిగం వెంకట్ రెడ్డి రూ. 3.89 లక్షలకు వేలం దక్కించుకున్నారు. డక్క వేలం బసిరెడ్డి పల్లికి చెందిన తేలు అంజయ్య రూ. 16000/ దక్కించుకున్నారు. తైబజార్ వేలం వాయిదా పడినట్టు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు , బొడిగం వెంకటరెడ్డికి ,తేలు అంజయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు
## పగడాల నాగరాజు జన్మదిన వేడుకలు





**ప్రజా గొంతుక ప్రతినిధి//షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//**

నందికొండ మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా జడ్పీవైస్ చైర్మన్ కర్ణాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో పగడాల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా పెద్దల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో అనుమల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దవూర మండలం అధ్యక్షులు పబ్బుగిరి నందికొండ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఉంగరాల శ్రీను,నాగిరెడ్డి,హనుమంత్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,హబీబ్ ఎర్రబోయిన సురేష్,షేక్ ఖాసిం,రత్నం,ముజీబ్,భాను ,రోషన్ ,జావిద్, కారంపూడి శివ,నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో చిరుత పులి మృతి..

**దహనం చేసిన ఫారెస్ట్ అధికారులు**
**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో చిరుత పులి మృతి చెందింది. ఫారెస్ట్ అధికారులు ఖననం చేశారు.దోమలపెంట ఎఫ్ఆర్ఓ గురు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం ఏడు గంటల సమయంలో ఒక చిరుత పులి రోడ్డుపైన చనిపోయినదని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు శ్రీశైలం డ్యాం సమీపంలో ఉన్న రహదారి ప్రహరీ గోడ పక్కన చూడగా ఒక సుమారు 8 నెలల మగ చిరుత పులి చనిపోయి ఉన్నది. ఇట్టి చిరుత పులిని అటవీశాఖ అధికారులు ముందుగా ఏదైనా వాహనము ఢీకొన్నదని ఢీ కొట్టిందా అని అనే కోణంలో అనుమానించారు. చిరుతపులిని పూర్తిగా పరిశీలించి చిరుత పులి శరీరం పైన మెడ భాగం పైన గోళ్ళ యొక్క ఆనవాళ్లు గమనించారు. ఇట్టి చిరుత పులి వేరే ఇతర అడవి జంతువుతో పోరాడి చనిపోయినట్లు నిర్ధారించినారు, చిరుత పులి యొక్క గోర్లను, దంతాలను పరిశీలించగా ఏ విధమైన నష్టము జరగలేదు, తదుపరి వెటర్నరీ డాక్టర్ ను సంప్రదించి ఇట్టి చిరుత పులిని పోస్టుమార్టం జరిపించగా వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం చిరుత పులి ఇతర జంతువులతో పోరాడి చనిపోయినట్లు నిర్ధారించారు. అటవీశాఖ అధికారులు ఇట్టి చిరుతపులి యొక్క కళేబరాన్ని దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ సుశాంత్, దోమలపెంట ఎఫ్ఆర్ఓ గురు ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అనిల్, దోమలపెంట రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు...

**- అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ బి.నర్మద**
**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బి.నర్మద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా మల్కాపూర్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో విద్య బోధన ఉంటుందని, 6 నుంచి 14 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి, జిల్లా మెడికల్ బోర్డు చేజారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ 40 నుంచి 100 శాతం అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులని అన్నారు. జిల్లాలోని అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్య, భోజన వసతి అందించడంతో పాటు, ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణ, వివిధ కళల్లో శిక్షణ అందించబడుతుందని, మరిన్ని వివరాలకు 9494317315, 9701190124, 7396206959, 9440338424 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కరీంనగర్ ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గోపాల్ నగర్ లో వెలిసిన గుడిసెలు...



సిపిఎం నాయకులతో మాట్లాడుతున్న ఏసిపి, సీఐ ,ఎమ్మార్వో



గుడిసె వాసుల తో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## అప్పటి బీఆర్ఎస్ ఇవ్వలేదు
## ఇప్పుడు కాంగ్రెస్ ఇస్తుందో ఏమో...

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో 174 సర్వే నెంబర్లు ప్రొద్దున తెల్లవారే ముందే గుడిసెలు వెలిసాయి. ప్రతి గుడిసెకు సిపిఎం ఎర్రజెండా కట్టారు. పేదవాడి ఆశ ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థలం రాలే ,ఇల్లు రాలే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో జాగ వస్తుందో ఇల్లు వస్తుందో అనే ఆశతో 174 ప్రభుత్వ భూమిలో గుడిసెలు ఎగబడి వేస్తున్నారు. ఈ స్థలం నాది ఈ స్థలం నాది అంటూ కట్టెలు నాటి చీరలు కట్టి గంపాడు ఆశతో ఎదురు చూశారు. గుడిసే వాసులకు మద్దతుగా సిపిఎం పార్టీ నిలిచింది.

**వెనక్కి తగ్గేది లేదు.....**
**గుడిసెలను తొలగిస్తే ప్రతిఘటిస్తాం**
**సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**

బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్లు అసైన్డ్ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలు సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుంటే

పోలీసుల అరెస్టులకు బెదిరింపులకు వెనక్కు తగ్గేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు. అక్రమంగా పోలీసు బలగాలతో పేద ప్రజలను చుట్టుముట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఇల్లు లేని ప్రజలు వందలాదిగా తరలివచ్చి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేస్తే ఈ గుడిసెలను తొలగించేందుకు పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. జనగామ ఏసిపి ఆధ్వర్యంలో స్పెషల్ ఫోర్స్ తో పాటు సివిల్ పోలీసులు పెద్ద మొత్తంలో అక్కడికి చేరుకున్నారన్నారు.అనుచివేతలతో భూ పోరాటాలను ఆపలేరు అన్నారు.మండల ఇన్చార్జి సుంచు విజేందర్ మాట్లాడుతూ గుడిసెలు తొలగిస్తే భూ పోరాటం ముందుకు పోతది తప్ప వెనక్కు తగ్గదని వారు హెచ్చరించారు . ఇట్టి క్రమంలో సిపిఎం బృందం జిల్లా కలెక్టర్ గారిని కలిసి గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ భూసాధన కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింలు మండల కమిటీ సభ్యులు వెంకటవ్వ భూ పోరాట కమిటీ కన్వీనర్ పర్వతం నరసింహులు, రవీందర్ రెడ్డి రాములు రాజవ్వ ఎల్లయ్య ఈదమ్మ శోభ కరుణాకర్ బాలరాజు యాదగిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పసి పాపపై అత్యాచారం,
# హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**- ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి**
**ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్**




పెద్దపెల్లి జిల్లాలోని కాట్నపల్లి గ్రామంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని స్థానిక కమాన్ చౌరస్తా వద్ద ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూ తల్లి పక్కలో నిద్రిస్తున్న పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం ఒళ్ళు జలదరించిందని అన్నారు. ఆడది అర్ధరాత్రి ఒంటరిగా నడిచినప్పుడు నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అన్నారు, కానీ ఈరోజు పట్ట పగలు కూడా రోడ్ల మీద తిరిగే పరిస్థితి లేదని, తల్లి పక్కలో నుండి కూడా ఎత్తుకెళ్లడం చూస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంత నీచాతి నీచానికి ఒడిగట్టిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, సంఘటనలు జరిగినప్పుడే సానుభూతి పర్యటనలు చేసి చేతులు దులుపుకోవడం కాదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠినంగా శిక్షించాలి, ఇంకోసారి ఇలాంటి దుశ్చర్యలు చేయకుండా భయపడే రీతిగా శిక్షలు ఉండాలని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా ఇలాంటి దుర్ఘటన జరగడం చూస్తుంటే మహిళలకు రక్షణ కరువైందని, పిల్లల్ని ఇంకా ఏ విధంగా పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళల డ్రెస్సింగ్ ని చూసే పురుషులు రెచ్చిపోతారు అనే సన్నాసులు అభం శుభం ఎరగని చిన్నారి పైన అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనపై ఏ విధంగా సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

నేటి సమాజంలో మహిళల్ని సరుకుగా మార్చి, డబ్బులు దండుకునే కార్పొరేట్ వ్యవస్థ మారాలని, వారికి కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ గోడగా నిలుస్తూ కఠిన చట్టాలు అమలు చేసినప్పుడే ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కావని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యవా అన్నపూర్ణ,చేని రోజా,గాలి పెల్లి స్వరూప, భూస్వారపు రజిత, ఉప్పునేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖను సమీక్షించాలి

## -కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాగొంతుక గొంతుక ప్రతినిధి  షేక్ షాకీర్ నల్లగొండ

ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి  కోరారు

శనివారం దొడ్డి కొమురయ్య భవన్లో సీఐటీయూ నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతనలి జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ  కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షలు చేయడానికి సమయం సరిపోలేదాని ప్రశ్నించారు. కార్మిక శాఖలో అనేక పోస్టులు ఖాళీగా ఉండి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోతున్నారని అన్నారు. అంగన్వాడి, ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇస్తామని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ 2లక్షలు ప్రకటించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు, వివో ఏ లకు వేతనాలు పెంచాలని, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదాల లో మరణించిన వారికి ఆరు లక్షల నుంచి పది లక్షలకు, సాధారణ మరణం చెందిన వారికి లక్ష ముప్పై నుండి 5 లక్షలకు, ప్రసూతి, వివాహ కానుకలు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఐటీయూ ఇప్పటివరకు




పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కాలయాపన చేయకుండా వెంటనే స్పందించాలని యెడల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్,  ఎండి సలీం, ప్రమీల, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి,జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, మండల కన్వీనర్లు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రామ్మూర్తి, జిట్టా నగేష్, అద్దంకి నరసింహ, గురువయ్య , భీమగాని గణేష్, భూలక్ష్మి, సులోచన, కేశవులు,కత్తుల యాదయ్య, కట్ట బక్కయ్య, నగేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



-బడిబాట కార్యక్రమం,విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందజేత

– ఒకటో వార్డ్ కౌన్సిలర్ గౌరీశంకర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు అందించిన వారమవుతామని  ఒకటో వార్డ్ కౌన్సిలర్ గౌరీశంకర్ అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఒకటో వార్డ్ జూబ్లీనగర్ లో ప్రాథమిక పాఠశాలలో పేరెంట్,టీచర్ మీటింగ్ తో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో విద్య అన్ని విధాలుగా భ్రష్టు పట్టిం దన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయాన్ని కలిగించిందనీ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇలాంటి కార్యక్రమానికి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగదీశ్వర్, ఏ ఏపీసి చైర్మన్ లక్ష్మి,రావుల మహేష్, ఎన్.ఎస్.యూ.ఐ తాలూకా ప్రధాన కార్యదర్శి సోహెల్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యలతో భవిష్యత్తు దిద్దుకోవాలి






– అసాంఘిక శక్తులకు దూరముగా ఉంటూ మంచిని మార్గం ఎంచుకొని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలి

– పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల నియోజకవర్గం:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల చెన్నూరు రూరల్ సర్కిల్ కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని యూత్ యువకులకు, ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు గారి పర్యవేక్షణలో చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ  శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో "పోలీస్ మీ కోసం"  కార్యక్రమం  కోటపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసి యువకులకు  చెడు అలవాట్లు వలన కలుగు నష్టాలు, విద్య, ఉద్యోగ సాధనకు చేయవల్సిన కృషి, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, తదితరుల విషయాలపై కళా బృందం పాటలతో అవగాహనా కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి), మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరై  యువత భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ.....యువత ఒక లక్ష్యం ను ఎంచుకొని ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసం మీతో మమేకమయ్యామని, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ద్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితులు సౌకర్యాలు ఎన్నో మెరుగు పడ్డాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలని, యువత చెడు మార్గాల వైపు మరలకుండా వారితో మమేకమై కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తామన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఒక మంచి లక్ష్యం తో ప్రయత్నం చేసినప్పుడు తప్పక విజయం సాధిస్తాము అన్నారు. అదేవిదంగా యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందని, క్రీడల పోటీల నిర్వహణకు పోలీస్ శాఖ తరుపున యువతకు ఎల్లవేళలా సహకరించి, ప్రోత్సహిస్తామని అన్నారు. యువకులు గంజాయి, మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి,తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని సీపీ గారు ఆకాంక్షించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారని అన్నారు. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు  నడిచేలా ప్రోత్సహిస్తారు  కావున  వారి ప్రలోభాలకు  లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా  పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని  వారు  పోలీసులను సంప్రదించాలని సూచించారు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని ,గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అన్నారు.సీపీ గారు కార్యక్రమం కు హాజరైన యువకులతో చెడు అలవాట్లకు, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు దూరంగా ఉంటామని, సత్ప్రవర్తన తో అనుకున్న లక్ష్యం ను సాధిస్తామని ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. అనంతరం సీపీ గారి చేతుల మీదుగా కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యూత్ కు వాలీబాల్, క్రికెట్ కిట్స్, జెర్సీ లను పంపిణి చేయడం జరిగింది.  ఈ కార్యక్రమంలో మంచిర్యాల డి సి పి అశోక్ కుమార్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ  శ్యామ్ పటేల్, యువకులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు, ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కను బుద్ధి దేవా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో కొత్త దేశాన్ని నింపి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి భట్టి విక్రమార్క ఎంతో కృషి చేశారని ఆయనను కొనియాడారు.  ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శిరపు అప్పలరెడ్డి, గడ్డం బాలాజీ,డింగి సందీప్ రెడ్డి,,కెల్లా శేఖర్,తోటమల్ల సంగీతరావు,లంక రాంప్రసాద్, గుమ్మడి శ్రీను,దాట్ల వినోద్, కాక రాజు,తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టుల కుట్రను విఫలం చేసిన ములుగు పోలీసులు

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 15:తెలంగాణ- ఛత్తీస్గఢ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం, తడపాల అటవీ ప్రాంతంలో, నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన  ఇద్దరు మహిళలు, నలుగురు మగ మిలిసియా సభ్యులను పట్టుకొన్న పోలీసులు.

వారి వద్ద నుండి ఒక డిబిబిఎల్ ' తుపాకి, నాలుగు కిట్ బ్యాగులు, రెండు వాకి టాకీలతో పాటు భారీగా ప్రేలుడు సామాగ్రి స్వాధీనం.

పట్టుబడిన వారి వివరములు:

1) కారం భద్రి ఏ రీతా %ణ/శీ% విజ్ఞాలు, వాజేడు-వెంకటాపురం ఏరియా కమిటీ దళ డిప్యుటీ కమాండర్,

2) సోడి కోసి ఏ మోతే %ణ/శీ% అడమాలు. పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు,

3) సోడి విజయ్ ఏఇడుమ %ం/శీ% జోగ, బెటాలియన్ సభ్యుడు.

4) కుడం దస్రు %ం/శీ% గంగ, మిలిషియా సభ్యుడు.

5) సోడి ఉగ్ర %ం/శీ% గంగయ్య, మిలిషియా సభ్యుడు

6) మడకం భీమ  %ం/ శీ% కోస, మిలిషియా సభ్యుడు.

పట్టుబడిన మావోయిస్టులు పలు నేరారోపిత కేసులలో ప్రధాన నిందితులు.

ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూన్న, మావోయిస్టులు  జనజీవన



స్రవంతిలో కలిసి పోలీస్ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని, ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ పిలుపునిచ్చారు.


# ఉపముఖ్యమంత్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు.శనివారం  సచివాలయంలో ఉపముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్రఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మునుముందు ప్రజాసేవలో  నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు  జువ్వడి కృష్ణారావు వెంట నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది జగదీశ్వర్ ఉన్నారు.



# ఎల్ వో సి  చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజ్జన్న



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం, ఇందుర్తి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా సుధాకర్ రెడ్డి కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంర్ఫ్ ద్వారా రూ. 2,30,000/- (రెండు లక్షల ముప్పై వేల రూపాయలు) ఎల్ ఓ సి చెక్కును శనివారం తానే స్వయంగా నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేసినారు.

# మహిళ సంఘాలకు వడ్డీలేని ఋణాలు: సీతక్క

-సంఘాల మహిళలకు రూ. 10 లక్షల వరకు
-ప్రమాద భీమా, రూ. 2 లక్షల వరకు అప్పు భీమా

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.



ములుగు జూన్ 15: మహిళలు బ్యాంకులు ఇచ్చే ఋణాలు సద్వినియోగం చేసుకుని వివిధ రకాల ఆదాయ అభివృద్ధి, ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కఅన్నారు. శనివారం నాడు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ- గ్రామీణాభివృద్ధి సంస్థ ఎస్ హెచ్ జి, బ్యాంక్ లింకేజి వార్షిక ఋణ ప్రణాళిక 2024-25 ఆవిష్కరించడం జరిగింది. రూ. 20,000.39 కోట్లు 3,56, 273 సంఘాలకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు.

మహిళ సంఘాలకు వడ్డీ లేని ఋణాల క్రింద 2,53,864. సంఘాలకు రూ. 264.34 కోట్లు డిసెంబర్ 2023 నుండి మార్చి, 2024 వరకు అడ్వాన్స్ గా నిధులు విడుదల చేయడము జరిగినది. సంఘాల మహిళ లకు రూ. 10 లక్షల వరకు, ప్రమాద భీమా ,రూ. 2 లక్షల వరకు అప్పు భీమా కల్పించడం జరిగింది. రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యొక్క స్కూల్ యూనిఫామ్స్ కుట్టు పని ,మహిళా సంఘాలకు అప్పగించడం జరిగింది. తద్వారా రాష్ట్రంలోని సంఘాల మహిళలకు రూ. 50 కోట్లు అదనపు ఆదాయం సమకూరుతుంది. మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం కూడ తీసుకోవడం జరిగింది. సెక్రటేరియట్, కలెక్టర్ కార్యాలయాలలో, అన్ని ప్రధాన కార్యాలయాలలో, పర్యాటక ప్రాంతాలలో, దేవాలయాలు, బస్టాండ్లలో, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, రాబోయె కాలంలో క్యాంటిన్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయడము జరిగింది. ఈ విధంగా మహిళా సంఘాలలోని, మహిళలకు ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది. వారు చేసే ఆదాయాభివృద్ధి కార్యక్రమా లను అభివృద్ధి చేసుకునే టందుకు వ్యక్తిగత ఋణాలు బ్యాంకుల ద్వారా ఇప్పించ డము జరుగుతుంది. మహిళలను కోటీశ్వరులను చేయాలని సత్ సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఆ దిశగా ఈ ఆర్థిక సం. లో 3,56,273 సంఘా లకు ఇచ్చే రూ. 20,000 కోట్లకు అధనంగా 2,25, 000 మహిళ లకు వివిధ జీవనోపాధి కార్యక్ర మాలకు రూ. 4,500 కోట్లు బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. అంతేకాకుండా గ్రామీణ మహిళలకు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమలో , ఇతర వృత్తులలో తగిన శిక్షణ కల్పించి మెరుగైన జీవనోపా ధులు పొందడానికి, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించటం జరుగుతుంది. మహిళా సంఘాలకు ఏ పూచీకత్తు లేకుండా ఇతోధికంగా ఋణాలు అందిస్తున్నందుకు మహిళల తరపున, మా ప్రభుత్వం తరపున బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం. ప్రతి కుటుంబానికి రూ? 500 లకే సిలిండర్ మరియు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుంది.

రాబోయే 5 సంవత్సరాలలో బ్యాంక్ ల ద్వారా మహిళా శక్తి పథకం క్రింద లక్ష కోట్ల ఋణాలు వివిధ ఆర్థిక కార్యక్రమాల కొరకు మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యాన్ని నిర్ధారించుకోవటం జరిగింది. బ్యాంక్ వారు ఈ ఆర్థిక సంవత్సరం %బాం+% ఋణాల మంజూరీలో పెట్టుకున్న లక్ష్యాన్ని గత సంవత్సరం లాగా అధిగమిస్తారని ఆశిస్తున్నాను. ఈ సమావేశంలో గ్రామీణాభి వృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సిజిఎం%-% నాబార్డ్ సుశీల చింతల,వివిధ బ్యాంకుల రాష్ట్ర స్థాయి అధికారులు , వివిధ జిల్లాల నుండి సమావేశానికి హాజరైన మహిళా సంఘాల ప్రతినిధులు/సభ్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ హైదరాబాద్ బస్సు నడిపించాల్సిందిగా రవాణా మంత్రి ని కోరిన జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల :

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సులు నడిపించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు ఈ మేరకు శనివారం హైదరాబాదులోని సచివాలయంలో మంత్రిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు అనంతరం విలేకరులతోకృష్ణారావు మాట్లాడుతూ మల్లాపూర్ మండలం నుండి విద్యార్థులు ఉద్యోగులు హైదరాబాదులో చదువుకోవడం ఉద్యోగాలు చేయడం ఇతర వ్యాపారల నిమిత్తం వెళ్తుంటారని అలాంటి వారికి మల్లాపూర్ నుండి హైదరాబాదుకు సరైన రవాణా సదుపాయం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని హైదరాబాద్ వెళ్ళాలి అంటే మూడు బస్సులు మార్చాల్సిన పరిస్థితి ఉందని కాబట్టి కోరుట్ల పట్టణం నుండిబస్సు బయలుదేరి మల్లాపూర్ మండలం రేగుంట మల్లాపూర్ ముత్యంపేట మీదుగా ఆర్మూర్ నుండి ఒక బస్సు బయలుదేరే విధంగా అలాగే మెట్పల్లి పట్టణం నుండిమరో బస్సు బయలుదేరి మల్లాపూర్ మండలం ముత్యంపేట మల్లాపూర్ రేగుంట గ్రామాల మీదుగా రాయికల్ జగిత్యాల్ ద్వారా హైదరాబాద్ వెళ్లే విధంగా రెండు బస్సులు నడిపించాల్సిందిగా మంత్రి ని కోరారు వీటితోపాటు మల్లాపూర్ నుండి మెట్టుపల్లి వెళ్లే బస్సులు మండలంలోని కుస్తాపూర్ రత్నాపూర్ గ్రామంలో నుండి నడిపించాలని మంత్రిని కోరారు ఊరు బయట నుండి బస్సులు వెళ్లడం వల్ల రెండు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు దీనికి మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశిస్తానని జువ్వాడి కృష్ణారావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు

## జిల్లా అభివృద్ధి దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి





- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి

ప్రజా గొంతుక న్యూస్,:

మంచిర్యాల నియోజకవర్గం: అభివృద్ధి దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి

అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య

సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని

అన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతులకు విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం రాయితీతో పాటు ఎం.ఆర్.పి. ధరలకు విక్రయించడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని రైస్‌మిల్లులకు త్వరితగతిన తరలించడం జరుగుతుందని, నిర్ధేశిత లక్ష్యసాధనలో అలసత్వం, నిర్లక్ష్యం వహించే రైస్‌మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రహదారులు, వంతెనల నిర్మాణంలో అటవీ శాఖ సంబంధిత అనుమతులు త్వరగా పొందడంతో పాటు వన్యప్రాణుల వలన గాయపడిన క్షతగాత్రులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకునేలా అవగాహన కల్పించడంతో పాటు సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 0-5 సం?ల లోపు పిల్లలకు 12 రకాల వ్యాధులకు సంబంధించిన టీకాలు ఇవ్వడంతో పాటు పల్స్‌పోలియో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ పరిధిలోని పశు

వైద్యశాలల్లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పాడి రైతులు వైద్య సేవలు సద్వినియోగం

చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, గొర్రెల పంపిణీ పథకంలో డి.డి.లు కట్టిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం యూనిట్స్ కాని, నగదు కాని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల భవనాల మరమ్మత్తులు, అదనపు నిర్మాణాలు

ఇతరత్రా పనులను చేపట్టడం జరిగిందని, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని, బడిబాట

కార్యక్రమం ద్వారా బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందించి

పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా

కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో పైప్‌లైన్ల లీకేజీ సమస్యల పరిష్కారంలో

దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీలలో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. వివిధ అంశాలపై

ప్రజాపరిషత్ సభ్యులు తెలిపిన వివరాలను పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి, ఖానాపూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల పేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్, వెద్మ బొజ్జు, జిల్లా అధికారులు, జెడ్.పి.టి.సి.లు, ఎం.పి.పి.లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి బదిలీ.
## ములుగు జిల్లా నూతన కలెక్టర్ గా టీఎస్ దివాకర.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 15:ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి బదిలీ అయ్యారు. నూతన కలెక్టర్ గా, జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న టీఎస్ దివాకర నియామకం అయ్యారు. కాగా శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ములుగు జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న ఇలా త్రిపాఠి గతంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ గా పని చేసి, గత కలెక్టర్ బదిలీ కావడంతో ఇలా త్రిపాటికి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గా పదోన్నతి కల్పించింది.

## కెసిఆర్ లేఖపై కాంగ్రెస్ నేతలు ఫైర్ ..
# జైలుకు వెళ్లడం ఖాయమంటూ కామెంట్ ..

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం నరసింహారెడ్డి కమిషన్‌కు లేఖ రాసిన అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. విద్యుత్ అవకతవకలలో కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు జైలుకు వెళ్లడం ఖాయమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు. నరసింహారెడ్డి విచారణ వద్దన్నారంటే కేసీఆర్ అవినీతిని అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించారు. నరసింహారెడ్డి నిజాయితీకి మారుపేరని తెలిపారు. విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి పవర్ ప్లాంటులో రూ.30 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

విచారణలో తన పేరు ఉందని కేసీఆర్ బాధపడటంలో అర్థం లేదని అద్దంకి దయాకర్ అన్నారు. ఆయనను బద్నాం చేయాలనే ఉద్దేశ్యం తమకు లేదన్నారు. కేసీఆర్ తన హయాంలో ప్రభుత్వ సంస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని విభాగాల్లోనూ కేసీఆర్ ప్రమేయంతోనే కుంభకోణాలు జరిగాయన్నారు. తప్పులు బయటపడతాయనే భయం కేసీఆర్‌కు పట్టుకుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు నిరూపించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోలు పెద్ద స్కాం అన్నారు. నిజానిజాలు ప్రజలకు తెలియాలన్నారు.



# రుణమాఫీ ఎట్లా?

**కష్టమే గానీ.. అసాధ్యమైతే కాదు.. ప్రభుత్వ వర్గాల కసరత్తు**

**రూ.35 వేల కోట్లలో ఏడాదికి రూ.7 వేల కోట్ల చెల్లింపులు**

- **ఈ మేరకు బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు**
- **భూములను తనఖాపెట్టి నిధులను సమకూర్చుకునే యోచన**
- **బాండ్ల రూపంలో ఆర్బీఐ వద్ద రుణాలకు ప్రయత్నం**

హైదరాబాద్

'కష్టమేగానీ.. అసాధ్యమైతే కాదు%ొ"%' ముఖ్యమంత్రి రేవంత్ ప్రతిష్టాత్మకంగా చెబుతున్న రైతు రుణమాఫీపై అధికార వర్గాల అభిప్రాయమిది. ఆరు నూరైనా ఆగస్టు 15లోగా రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసి తీరతామంటూ సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సుమారు రూ.35 వేల కోట్లు కావాలంటూ ఆర్థిక శాఖ లెక్కలేసింది. ఆ మేరకు నిధుల సమీకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకోసం ఉన్న అన్ని మార్గాలనూ అన్వేషించాలంటూ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సైతం దీనిపై సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. 'రైతు పాసుబుక్కులో రుణం సున్నా అని చూపించాలి.. వారికి బ్యాంకుల నుంచి వేధింపులు ఉండొద్దు%ొ"%' అనే పద్ధతుల్లో బ్యాంకర్లతో రేవంత్ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. తద్వారా రాజకీయంగా రైతుల్లో తమకు మంచి మైలేజ్ వస్తుదని సీఎం అంచనా వేస్తున్నారు. అలా చేస్తే తమ వెసులుబాటునుబట్టి ఏడాదికి కొంత మేర దశల వారీగా రూ.35 వేల కోట్లను చెల్లిస్తామంటూ బ్యాంకులకు హామీ ఇచ్చే విధంగా ఉన్నతాధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ఏడాదికి రూ.7 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.35 వేల కోట్లను చెల్లించేలా బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలనే ఆలోచనలో సర్కారు ఉన్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ సర్కారు 2018 ముందస్తు ఎన్నికలకు ముందు రూ.లక్ష వరకూ ఉన్న రుణాలను మాఫీ చేసింది. అయితే ఏకకాలంలో కాకుండా నాలుగు దశల్లో (విడతకు రూ.25 వేల చొప్పున) మాఫీ చేయటం వల్ల రైతులకు పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. మొదటి విడత తర్వాత రెండో విడత చెల్లించేలోపు మిగిలున్న రూ.75 వేల అప్పుపై రైతుకు వడ్డీ మీద వడ్డీ పడింది. ఈ రకంగా నాలుగు విడతల నాటికి 'రుణాలు మాఫీ' అయ్యాయని అనిపించినప్పటికీ వడ్డీ మాత్రం అలాగే మిగిలిపోయింది. ఈ భారానికి తోడు మొత్తం అప్పు తీరిస్తేనే కొత్త రుణాలను ఇస్తామంటూ బ్యాంకులు పేచీ పెట్టటంతో అన్నదాతకు మరిన్ని ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో కేసీఆర్ సర్కారు మాదిరిగా కాకుండా రుణమాఫీని ఏకకాలంలో చేసి తీరతామనీ,



అది కూడా రూ.2 లక్షల వరకూ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే ఇక్కడ నిధుల సమీకరణ అన్నది సర్కారుకు అతి పెద్ద సవాల్‌గా మారనున్నది. ఇందుకోసం బ్యాంకర్లను ఒప్పించేందుకు వీలుగా ఆర్థిక శాఖకు సీఎం స్పష్టమైన సంకేతాలనిచ్చారు. ముఖ్యంగా ఆర్బీఐ వద్ద ప్రభుత్వ బాండ్లను అమ్మకానికి పెట్టటం ద్వారా సర్కారు నెలకు రూ.8 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల వరకూ నిధులను పోగేసుకుంటున్నది. ఇతరత్రా మార్గాల ద్వారా నెలకు రూ.15 వేల కోట్ల దాకా ప్రభుత్వానికి రాబడులు వస్తున్నాయి. వీటిలో సింహభాగం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, భత్యాలు, అలవెన్సులు, కార్యాలయాల నిర్వహణకే పోతోంది. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ నిధుల సమీకరణకు 'రెండు మార్గాల'పై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వీటిలో ఒకటి బ్యాంకులను ఒప్పించి, మెప్పించి, ఏడాదికింత చొప్పున చెల్లిస్తామంటూ అంగీకరింపజేయటం. రెండోది హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్-మల్కాజ్‌గిరి జిల్లాల చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల వద్ద కుదువ పెట్టటం. ఇందుకోసం ఇప్పటికే తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) సేకరించిన (ల్యాండ్ బ్యాంక్) భూముల్లోంచి కొన్నింటిని వియోగించుకునేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగా రంగారెడ్డి, మేడ్చెల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లోని 760 ఎకరాల భూమిని కూడా గుర్తించినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. తద్వారా రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకూ సమకూర్చుకోవచ్చనే అంచనాతో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

# ఘనంగా జీవన్ కుమార్ జన్మదిన వేడుకలు



**శంషాబాద్ ప్రతినిధి// జూన్ 14 :ప్రజా గొంతుక**

రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ ,జీవన్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం పోచమ్మ గడ్డ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వగృహం లో మురళి కృష్ణ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రవీందర్ గౌడ్,తోకల. శశిధర్,సాయి రాకేష్,సాగర్, అబ్బు,జీవన్ కుమార్ ని శాలువాలతో సత్కరించారు. అనంతరం పుట్టినరోజు కొరకుఏర్పాటు చేసిన కేక్ ను జీవన్ కుమార్ కట్ చేశారు. ఈ సందర్భంగా జీవన్ కుమార్ కి కేక్ ను తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ , బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

